

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో మేడ్చల్ లాస్ట్

## నిర్లక్ష్యం చేస్తే వేటు తప్పదు : బిఎల్‌పివోలపై కలెక్టర్ సీరియస్



మాట్లాడుతున్న కలెక్టర్ మనుచౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త :** ఓటరు జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో రాష్ట్రంలోనే మేడ్చల్ జిల్లా చివరి స్థానంలో ఉందని, ఈ నెలాఖరు వరకు పురోగతి సాధించాలని, నిర్లక్ష్యం చేస్తే చర్యలు విధుల నుంచి తొలిగించాల్సి వస్తుందని కలెక్టర్ మనుచౌదరి హెచ్చరించారు. గురువారం మేడ్చల్ జిల్లాలోని మల్కాజ్‌గిరి జిహెచ్‌ఎంసి డిసి కార్యాలయంలో ఓటరు జాబితా అనుసంధాన ప్రక్రియ పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా 2002నుంచి ఉన్న ఓటరు జాబితాను 2025ఓటరు జాబితాకు అనుగుణంగా సవరించే మ్యాపింగ్ ప్రక్రియలో నిర్లక్ష్యం వహించే సూపర్‌వైజర్లను, బిఎల్‌ఓలను సస్పెండ్ చేయటం జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. బిఎల్‌ఓలతో సమావేశమై వారికి ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాల్సి న బాధ్యత సూపర్‌వైజర్లదేనని అన్నారు. మ్యాపింగ్ ప్రక్రియపై సింగిల్ నెంబరు ఉండటానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బిఎల్‌ఓలు వైద్య వ్యక్తిగత కారణాల వల్ల హాజరు కానిపక్షంలో వారి స్థానంలో చురుకుగా పనిచేసే వారిని నియమించి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎఈఆర్‌ఓలు పూర్తి బాధ్యత తీసుకుని సూపర్‌వైజర్లకు, బిఎల్‌ఓలకు రోజు వారి లక్ష్యాలను ఇచ్చి వేగవంతం చేయాలన్నారు. బిఎల్‌ఓలతో ఇంటింటికి వెళ్లి ప్రత్యక్షంగా పరిశీలన చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మల్కాజ్‌గిరి డిప్యూటీ కమిషనర్ ఝూకిరాసుల్తానా, మల్కాజ్‌గిరి ఆర్డీఓ శ్యాంప్రకాశ్, మల్కాజ్‌గిరి తహసీల్దార్ సీతారామ్, ఏఈఓలు, సూపర్‌వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ముందర కాళ్లకు బంధం

ప్రధాన పట్టణాల్లో గడప దాటాలంటే భయమేస్తోంది. బయటకు రాగానే అనేక సమస్యలు చుట్టుముడుతున్నాయి. తరచూ చికాకు తెప్పిస్తున్నాయి. పలుమార్లు ప్రాణాల మీదకూ వస్తున్నాయి. వేటికీ శాశ్వత పరిష్కారం లభించడం లేదు. ప్రభుత్వ నిబంధనలను పగడ్బంధీగా అమలు చేసే సత్తా ఉన్న అధికారాలు ఉన్నా రాజకీయ జోక్యం ముందరి కాళ్లకు బంధం వేస్తోంది. మున్సిపల్ ఎన్నికల వేళ.. ప్రచారానికి రానున్న అభ్యర్థులు 'ట్రాఫిక్' అగచాట్లపై ఏ విధంగా స్పందిస్తారోనని ఓటర్లు దేవుళ్లు ఎదురు చూస్తున్నారు.



తాండూరులో రోడ్డుకు అడ్డదిడ్డంగా పార్కింగ్ చేసిన వాహనాలు





- రోడ్ల విస్తరణకు ఆక్రమణల తొలగింపులో రాజకీయ జోక్యం
- రోడ్డుకు ఇరువైపులా వంకర టింకరగా డ్రైయిన్ల నిర్మాణం
- పార్కింగ్ స్థలం కేటాయించని షాపింగ్ మాల్స్ ఓనర్లు
- రహదారికి అడ్డంగా పార్కింగ్
- ప్రాణాల మీదకు తెస్తున్న ట్రాఫిక్ సమస్యలు
- కొరడా ఝుళిపించటానికి అధికారులు వెనకంజ

(ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి)

జిల్లాలో తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ మున్సిపాలిటీలు ఉన్నాయి. వీటిలో తాండూరు, వికారాబాద్‌లో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్నది. కొడంగల్‌లో పెద్దగా ఇబ్బందులు లేకున్నా పరిగిలో తరచూ సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. వీటిని అరికట్టేందుకు అనేక ప్రభుత్వ శాఖలు ఉన్నా జనం మాత్రం పోలీసుశాఖనే నిందిస్తుంటారు. వాహనాల తనిఖీలు, చలానాలు విధించడం, ప్రమాదాలు జరిగితే సంఘటనా స్థలానికి వెళ్లి విచారించడం, కేసులు నమోదు చేయడం, నిందితులను కోర్టులో ప్రవేశపెట్టడం వంటి విధులు పోలీసులు మాత్రమే నిర్వహిస్తుంటారు. దీనివల్ల ట్రాఫిక్ సమస్య పరిష్కరించడంలో వారినే టార్గెట్ చేస్తుంటారు. వాస్తవానికి మున్సిపల్, రెవెన్యూ, పోలీసుశాఖలు సంయుక్తంగా నిర్ణయాలు తీసుకుంటే ట్రాఫిక్ సమస్యకు చక్కటి పరిష్కారం లభిస్తుందని అంటున్నారు.

### మార్కింగులు కూడా లేవ్

తాండూరులో అనుకున్న మేరకు జాతీయ రహదారుల విస్తరణ జరగలేదు. రోడ్డు సెంటర్ పాయింట్ నుంచి ఇరువైపులా 50 అడుగుల మేరకు విస్తరించాలి. అంటే ప్రధాన రోడ్డు 100 అడుగులు ఉండాలి. బస్‌స్టేషన్ నుంచి సేయింట్ మార్ఖ్స స్కూలు వరకు అస్తవ్యస్తంగా సాగింది. రోడ్డుకు ఇరువైపులా డ్రెయిన్లు వంకర టింకరగా నిర్మించారు. చాలా షాపులను తొలగించకుండానే పూర్తి చేశారు. ఇందిరాచౌక్ ట్రాఫిక్ ఐలాండ్ మరీ ఇరుకుగా ఉంది. ఈ కూడలి వద్ద ఐదు మార్గాలు ఉన్నాయి.

**ఇందిరా చౌక్ పరిస్థితి ఘోరం**

రెవెన్యూ, జాతీయ రహదారుల అథారిటీ, ఆర్‌అండ్‌బీ, మున్సిపల్ అధికారులు పోలీసు పర్యవేక్షణలో సర్వే పనులు, విస్తరణ చేపట్టాలి. కానీ తాండూరులో మాత్రం ఇందిరాచౌక్ పరిస్థితి అధ్వాన్నంగా మారింది. జిల్లాలోని ప్రధాన పట్టణాల్లో రోడ్డు డివైడర్లు, యూటర్న్‌లు, కూడళ్ల వద్ద ఫ్రీలెఫ్ట్ మార్గం సరిగ్గా నిర్మించలేదు. కనీసం మార్కింగులు కూడా లేకపోవడం గమనార్హం.

### 90 శాతం దుకాణాలకు పార్కింగ్ స్థలం నిల్

పట్టణాల్లో పలు షాపింగ్ మాల్స్ ఉన్నాయి. వాహనాల పార్కింగ్ కోసం షాపింగ్ మాల్స్‌లో సెల్లార్లను కూడా నిర్మించారు. కానీ ఎక్కడా ఒక్క వాహనం కూడా పార్కింగ్ స్థలాల్లో నిలపడం లేదు. షాపింగ్ కోసం వచ్చే వాళ్లు ప్రధాన రోడ్లపై వాహనాలను నిలిపేస్తున్నారు. 90 శాతం దుకాణదారులు పార్కింగ్ స్థలం చూపించడం లేదు. హోటళ్లు, బ్యాంకులకు వచ్చే వినియోగదారులకు పార్కింగ్ స్థలం చూపించడం లేదు.

దానివల్ల వాహన దారులు రోడ్డుకు అడ్డంగా పెడుతున్నారు. వాటిని తొలగించేందుకు పోలీసులు చేస్తున్న ప్రయత్నాలు బూడిదలో పోసిన పన్నీరులా మారుతున్నాయి.

### ఆక్రమణ దందాను అడ్డుకోవాలంటే ఓట్ల బెంగ

మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, సిద్ధిపేట, వరంగల్, గద్వాల తదితర పట్టణాలలో రోడ్డు, ట్రాఫిక్ రూల్స్ భేషుగ్గా ఉన్నాయని కితాబులు వస్తున్నాయి. వాటితో పోల్చుకుంటే పోల్చుకుంటే వికారాబాద్ జిల్లాలో అధ్వాన్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. రోడ్ల విస్తరణలోనూ నేతలు అడ్డు పడుతుంటారు. ప్రజలకు నిత్యం నరకప్రాయంగా మారుతుందని తెలిసినా వారి జోక్యం కొనసాగిస్తున్నారు. రోడ్లను ఆక్రమించుకుని దందాలు చేసే తమ అనుచరులకే అండగా నిలుస్తున్నారు. ఎన్నికల సమయంలో వ్యతిరేకంగా మారతారనే కోణంలో నేతలు చూస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. రోడ్డుకు అడ్డంగా వ్యాపారాలను తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది వచ్చిన మరుక్షణమే లీడర్లు రంగంలోకి దిగడం పరిపాటిగా మారిందని అంటున్నారు.

### రాంగ్ రూట్‌కూ రైట్ రైట్

రోడ్డుపై ఒక మార్గంలో వాహనాలు వెళ తుంటే ప్రమాదాలకు పెద్దగా ఆస్కారం ఉండదు. కానీ వాహనాలకు ఎదురుగా రాంగ్‌రూ ట్‌లో వచ్చే వాహనదారులను అరికట్టడం పోలీసు లకు సాధ్యం కావడం లేదు. ఈ తతంగం ప్రధాన పట్టణాల్లో నిత్యం దర్శనమించే దృశ్యాలు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో పలుచోట్ల స్టాపర్లను పెట్టినా వాటినీ దాటుకుంటూ వచ్చేస్తున్నారు. దానివల్ల ఎదు రుగా వచ్చే వాహనదారులు ఇబ్బందు లకు గురవు తున్నారు. తరచూ ప్రమాదాలు జరుగు తున్నాయి. ప్రాణాలు కోల్పోయిన సంఘటనలూ ఉన్నాయి. కానీ పరిస్థితిలో మార్పు కనిపించడం లేదు. తోపుడు బండ్లు, కూరగాయలు, పండ్ల బండ్లు కూడా రోడ్లకు అడ్డంగా పెడుతున్నారు. మూల మలుపుల వద్ద మరీ అసౌకర్యంగా మార్చుతున్నారు. మరోవైపు అద్దె షాపుల్లో దందాలు నిర్వహించే వ్యాపారులు హద్దులు దాటి రోడ్లపైకి వస్తున్నారు. షాపు సైజు కన్నా రోడ్లపైకి వచ్చి సరకులను ఏర్పాటు చేసుకుని వ్యాపా రం చేస్తున్నారు. ఇది పూర్తిగా నిబంధనలకు విరు ద్ధమని తెలిసినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.

### మూణ్ణాళ్ల ముచ్చటగా సిగ్నళ్లు

ప్రధాన పట్టణాల్లో సీసీ కెమెరాలు, ట్రాఫిక్ సిగ్నళ్లను ఏర్పాటు చేసినా అవి మూణ్ణాళ్ళ ముచ్చటగా మారాయి. ప్రజల నుంచి విరాళాలు సేకరించి పలుచోట్ల సీసీ కెమెరాలు అమర్చారు. కానీ సిగ్నల్ వ్యవస్థను మాత్రం విస్మరించారు. ఎనిమిదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నళ్లు కేవలం ఆరు నెలలు మాత్రమే పనిచేశారు. దాదాపు ఏడేళ్లుగా అవి పని చేయడంలేదు. వాటి బాధ్యత మున్సిపల్, పోలీసు శాఖలపై ఉన్నా పట్టించుకోవడం లేదు.

### మొక్కుబడి డ్యూటీ..

పోలీసుశాఖ ట్రాఫిక్ నిబంధనలను అమలు చేసేందుకు ఉదయం, సాయంత్రం ప్రధాన కూడళ్ల వద్ద సిబ్బందిని ఏర్పాటు చేశారు. కానీ వారిలో చాలా మంది నిబంధనల గురించి అవగాహన పెద్దగా లేదని తెలుస్తోంది. ఏ వాహనాన్ని ఎక్కడ వైపు నిలిపివేయాలనే విషయం తెలియక గజిబిజిగా విధులు నిర్వహిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ట్రాఫిక్ కోసం ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసినా అనుకున్నంత ఫలితాలు రావడం లేదు.



# పేదల భూముల జోలికి రాకండి

## రేగడిదోస్వాడను మరో లగచర్ల కాకుండా చూడాలి

### బిఆర్‌ఎస్ సీనియర్ నేత ప్రవీణ్ కుమార్

**షాబాద్, జనవరి 22, ప్రభాతవార్త :** దళితుల భూముల జోలికోస్తే మరో లగచర్లగా మారి ఉద్యమాన్ని చేస్తామని బిఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు. గురువారం మండల పరిధిలోని రేగడిదోస్వాడ, మక్తగూడ, తిమ్మారెడ్డిగూడ, తాళ్లపల్లి గ్రామాల్లోని సర్వేనెంబర్ 102,483లో గల 432 ఎకరాల భూమి కోసం భూ పోరాట సభను గ్రామ శివారులో మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డి ఆధ్వర్యంలో భూ పోరాట సభను నిర్వహించారు. అనంతరం పేదల భూములను పరిశీలించారు. అనంతరం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ... నేను మాజీ జడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డితో కలిసి కేటీఆర్ దగ్గరకు వెళ్లి భూసమస్యలపై చర్చించాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేవెళ్లలో ఎన్నికల్లో ఇచ్చిన హామిలో తులం బంగారం, ప్రతి మహిళకు రూ.2,500, పెన్షన్లు రూ.4వేలు, అమ్మాయిలకు స్కూటీలు, ఎస్సీ, ఎస్టీలకు అసైన్డ్ భూములకు పట్టాలిస్తానని జాతీయ అధ్యక్షుడు మిగతా 2లో



ముగ్గుల పోటీలను పర్యవేక్షిస్తున్న జిల్లా అధికారులు

# ఆడుతూ..పాడుతూ.. ఓటుహక్కుపై చైతన్యం

## మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 22, ప్రభాతవార్త :** మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా ఉద్యోగులకు ముగ్గుల, తాడు పోటీలు, మిగతా వారికి వివిధ క్రీడా కార్యక్రమాలను (పోటీలను) నిర్వహించి జిల్లా అధికారులు పర్యవేక్షించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద ఉద్యోగులకు ఓటర్ల చైతన్యం కార్యక్రమాలపై, ప్రజలకు వివరించటానికి అవగాహన చైతన్య కార్యక్రమాన్ని నిర్వహించారు. దీన్ని పురస్కరించుకుని ఓటరు నమోదు అంశాలపై రంగోలి ముగ్గుల, క్రీడా పోటీల కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలకు పురుషులకు చెస్, క్యారమ్స్, టగ్ ఆఫ్ వార్ ఆటల పోటీలు నిర్వహించారు. ఓటర్లను చైతన్యం చేసే కార్యక్రమంలో భాగంగ ప్రతి ఒక ఉద్యోగి ప్రత్యేక చొరవ తీసుకోవాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేయించటంతో పాటు ప్రతి ఎన్నికల్లో విధిగా ఓటును ఆయుధముగా వినియోగించి ఎన్నికల ప్రక్రియలో భాగస్వాములు కావాలని జిల్లా అధికారులు సూచించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కు కల్గిన ప్రతి ఒక్కరు ఓటు వినియోగించుకునే విధంగ చైతన్యం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి సాంబశివరావు, డిఎస్‌సిడిఓ వినోద్‌కుమార్, డిబిసిడిఓ ఝాన్సీరాణి, జిల్లా క్రీడలు, యువజనశాఖ అధికారి దామోదర్‌రెడ్డి, పలువురు జిల్లా అధికారులు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ చట్టంపై అవగాహన పెంచుకోండి

## సర్పంచులకు కలెక్టర్ ప్రతీక్ జైన్ హితవు

**పరిగి జనవరి 22 ప్రభాతవార్త :** గ్రామాలను అభివృద్ధి పరచడానికి సర్పంచుల పాత్ర చాల ముఖ్యమని, పార్టీలకతీతంగా పని చేసి గ్రామాన్ని అన్ని రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్ సూచించారు. గురువారం పరిగి మండలంలోని బిఇడ్ కళాశాలలో కొత్తగా ఎన్నికైన సర్పంచులకు గ్రామ పంచాయతీ పాలన, విధులు, అభివృద్ధికి సంబందించిన శిక్షణా కార్యక్రమం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పాల్గొన్నారు. పరిగి, కుల్కచర్ల, పూడూరు, దోమ, చౌడపూర్ మండలాలకు సంబందించిన 157 మంది సర్పంచులు శిక్షణ తీసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లడుతూ గ్రామాలలో అన్ని రకాలుగా అభివృద్ధి జరగాలంటే సర్పంచ్‌లు బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. సర్పంచ్‌లు బాగా పనిచేస్తేనే వారి గ్రామాలకు మంచి పేరు వస్తుందన్నారు. పంచాయతీరాజ్ చట్టంలో సర్పంచ్‌లకు పొందు పరిచిన అధికారాలు, విధులు తదితర అంశాలను శిక్షణలో భాగంగా క్షుణ్ణంగా అవగాహన చేసు కోవాలన్నారు. మిగతా 2లో

# ఇవేనా..గ్రేటర్ హంగులు?

- అధికారులు లేని శామీర్‌పేట డివిజన్ ఆఫీసు
- కేవలం బిల్ కలెక్టర్లు మాత్రమే నియామకం
- ఇంటి పన్నుల వసూలుకే పరిమితం
- అనుమతుల కోసం కీసర సర్కిల్ కార్యాలయానికి స్థానికుల క్యూ
- జిహెచ్‌ఎంసిలో విలీనం చేసి నెల అవుతున్నా తూంకుంట సర్కిల్ పేరుతోనే కొనసాగుతున్న బోర్డు!

**శామీర్‌పేట, జనవరి 22, ప్రభాతవార్త :** శామీర్‌పేట మండల పరిధిలోని తూంకుంటలో గత ఐదేళ్ల పాటు కొనసాగిన తూంకుంట మున్సిపాల్టీని జిహెచ్‌ఎంసిలో విలీనం చేసిన వెంటనే ముందుగా జిహెచ్‌ఎంసి సికింద్రాబాద్ జోనల్‌గా, తూంకుంట సర్కిల్‌గా పేర్లను ప్రభుత్వం ప్రకటించింది. ఆ తరువాత మళ్లీ జిహెచ్‌ఎంసిలో జోనల్స్ సంఖ్యను, సర్కిల్స్ సంఖ్యను పెంచుతూ డివిజన్లను పెంచటంతో పాటు, కొన్ని డివిజన్ల పేర్లను కూడ మార్పులు చేస్తూ ప్రభుత్వం గెజిట్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో జిహెచ్‌ఎంసి పరిధిని విస్తరించటంలో భాగంగా మల్కాజ్‌గిరి జోనల్‌ను ఏర్పాటు చేయగా దీని కిందకు కీసర సర్కిల్‌ను, కీసర సర్కిల్ పరిధిలోకి శామీర్‌పేట-300డివిజన్‌ను చేర్చారు. గతంలో ఉన్న తూంకుంట సర్కిల్ పేరును శామీర్‌పేట-300డివిజన్‌గా ప్రభుత్వం మారుస్తూ గెజిట్ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే ఇప్పటికీ ఆ పాత మున్సిపల్ కార్యాలయానికి బోర్డుపై గతంలో ఉన్న సికింద్రాబాద్ జోనల్, తూంకుంట సర్కిల్ పాత పేర్లు దర్శనం ఇస్తున్నాయి. అయితే జిహెచ్‌ఎంసి పరిధిలోని జోనల్ పేరు, సర్కిల్ పేరు, డివిజన్ పేర్లు మారినా తూంకుంట పాత మున్సిపాల్టీ కార్యాలయంకు ఉన్న బోర్డుకు పేర్లు మార్చటంలో సంబంధిత అధికారులు పట్టిపట్టనట్లు వ్యవరిస్తూ ఉన్నారని పలువురు విమర్శిస్తున్నారు. దీనిలోనే శామీర్‌పేట-300 డివిజన్ కార్యాలయంగా అధికారికంగ కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఇకనైనా ఆ కార్యాలయంకు ఉన్న పేర్లు మార్చాలని ఆ డివిజన్ పరిధిలోని ప్రజలు కోరుతున్నారు. జిహెచ్‌ఎంసి,జోనల్, సర్కిల్, డివిజన్‌లు ఏర్పడి నెల కావస్తున్నప్పటికీ అవే పాత పేర్లు కార్యాలయంకు కనిపిస్తున్నాయి. ఇదీ ఇలా ఉండగ తూంకుంటలో ఉన్న శామీర్‌పేట-300డివిజన్ కార్యాలయంలో సంబంధిత అధికారులు అంటూ ఎవరు ఉండకపోవటం, కేవలం బిల్‌కలెక్టర్లు మాత్రమే ఉండటంతో ప్రజలు సమస్యలతో వచ్చిన వారు

జిహెచ్‌ఎంసి కీసరలో ఉన్న కీసర సర్కిల్ కార్యాలయంకు వెళ్లాల్సి వస్తుందని పలువురు వాపోతున్నారు. డివిజన్ కార్యాలయంలో బాధ్యత గల అధికారిని ఏర్పాటు చేస్తేనే డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యలు కొంత వరకు పరిష్కరించటానికి అవకాశం ఉంటుందని పలువురు అభిప్రాయపడుతున్నారు. జిహెచ్‌ఎంసి సంబంధిత అధికారులు స్పందించి డివిజన్ కార్యాలయంకు ఉన్న పాత పేర్లను తొలగించి కార్యాలయ భవనం బోర్డుపై కొత్త పేర్లు రాయించాలని ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. తూంకుంట రాజీవ్‌రహదారిన ఏర్పాటు చేసిన పాత బోర్డులు కూడ వాటిని తొలగించకుండ ఉండటంతో సంబంధిత అధికారులకు కనిపించటం లేదా అనేది ప్రశ్నార్థకంగ ఏర్పడింది. డివిజన్ ప్రజలకు స్పష్టంగా ఉండే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని, అదే విధంగ బాధ్యత గల అధికారిని డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేయాలని









పాత పేర్లతో బోర్డులు దర్శనం ఇస్తున్న దృశ్యం

ఇబ్బందులు పడుతున్నారు. అయితే కేవలం ఇంటి పన్నులు, ఆస్థిపన్నుల వసూల్‌కు మాత్రమే బిల్‌కలెక్టర్లు పనిచేస్తున్నారని దీని కోసమే డివిజన్ కార్యాలయం పనిచేస్తుందని, ఏ సమస్య ఉన్నా ఏ అనుమతులు కావాలన్నా జిహెచ్‌ఎంసి కీసర సర్కిల్ కార్యాలయంకు వెళ్లాలని బిల్‌కలెక్టర్లు చెబుతున్నట్లు ఇదేమి జిహెచ్‌ఎంసి పాలన అంటూ పలువురు అసంతృప్తి అసహనంను వ్యక్తం చేస్తున్నారు. డివిజన్ పరిధిలో ఉన్న వివిధ గ్రామాల ప్రజలు ఇంటి నిర్మాణం, కబ్జాలు, ప్లాట్ల సమస్యలు, ఎల్‌ఆర్‌ఎస్ ఏ సమస్య ఉన్నా పలువురు కోరుతున్నారు. అయితే మరో రెండు నెలల్లో జిహెచ్‌ఎంసి ఎన్నికలు జరిగే పరిస్థితి ఉందని, ప్రజాప్రతినిధులు వచ్చే వరకు ప్రజా సమస్యలను పరిష్కరించటానికి ప్రజాపాలన ప్రజలకు అందుబాటులో ఉండాలని శామీర్‌పేట-300డివిజన్ ప్రజలు కోరుతున్నారు. మరీ శామీర్‌పేట-300 డివిజన్ కార్యాలయంను తూంకుంటలోనే కొనసాగిస్తారా..లేక శామీర్‌పేట మండల కేంద్రానికి తరలిస్తారా అనేది కూడ డైలామాగ అయోమయంగా ఉందని చెప్పవచ్చు.

# అభివృద్ధి మంత్రం - అదే వారి ప్రచారాస్త్రం







శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రంగారెడ్డి

- ఇబ్రహింపట్నం మున్సిపల్ ఎన్నికల వేళ పట్టణంలో పునాదిరాళ్ల సందడి - రూ.87 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం - ప్రగతి రథం పరుగుపెట్టాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని ఎమ్మెల్యే పిలుపు
- ఓటర్లను ఆకర్షించటానికే శిలాఫలకాల హడావుడి - అధికారపక్షంపై బిఆర్‌ఎస్ విమర్శలు

**ఇబ్రహీంపట్నం, జనవరి 22, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల సమరం మొదలవుతుండటంతో ఇబ్రహీంపట్నంలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. ప్రధాన పార్టీలన్నీ పట్టణంలో ఆధిపత్యం సాధించటానికి పావులు కదుపుతున్నాయి. ముఖ్యంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటోంది. మున్సిపాల్టీ పరిధిలో పూర్తి అయిన అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, కొత్తగా చేపట్టబోయే పనులకు శంకుస్థాపనలతో సందడి చేస్తోంది. గత పది రోజులుగా ప్రతిరోజూ ఏదో ఒక అధికారిక కార్యక్రమంతో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నేతలు ప్రజల మధ్య సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు.

ఎస్టీ 1, ఎస్సీ 6, బిసి 5, జనరల్ మహిళ 7, అన్‌రిజర్వ్ 5గా మొత్తం 24 వార్డులతో ఉన్న ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో రోడ్లు, డ్రైనేజీలు, కమ్యూనిటీ హాళ్లు, ఇతర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరుగుతున్నాయి. కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ఈ కార్యక్రమాల్లో నిత్యం పాల్గొంటూ పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్నారు.

రూ.60 కోట్ల అక్టోపస్ రోడ్డు, రూ.2.25 కోట్ల ఇబ్రహీంపట్నం తాసిల్దార్ కార్యాలయం, రూ.18 కోట్ల పెద్ద చెరువు కట్ట సుందరీకరణ, రూ.22.4 కోట్ల అండర్ డ్రైనేజీ-సీసీ రోడ్లు, రూ.5 కోట్ల గిరిజన బాలుర సంక్షేమ కళాశాల అదనపు వసతుల శంకుస్థాపన వంటి కార్యక్రమాల జోరు పెంచేశారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్‌ను గెలిపిస్తేనే మున్సిపాల్టీ అభివృద్ధికి మార్గం మరింత సుగమనమవుతుందని పిలుపునిస్తున్నారు. పట్టణాన్ని ప్రగతి పథంలో తీర్చిదిద్దటానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెబుతున్నారు.

ఎన్నికల ముందు ఒక్కసారిగా అభివృద్ధి పనులకు సంబంధించి పునాదిరాళ్లతో సందడి చేయటం రాజకీయ వ్యూహంలో భాగమేనని విపక్షాలు విమర్శిస్తున్నాయి. ఇన్నాళ్లు పెండింగ్‌లో ఉన్న పనులు ఇప్పుడే గుర్తొచ్చాయా.. అంటూ ప్రశ్నిస్తున్నారు. అభివృద్ధి పనుల పేరుతో ఓటర్లను ఆకర్షించాలన్న ప్రయత్నమేనని ఆరోపణలు చేస్తున్నారు.

**శిలాఫలకాలతో సరి : బిఆర్‌ఎస్**

ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో 20 లక్షల రూపాయలకు ఒక శిలాఫలకం పక్కా ఉండాలంటూ ఎమ్మెల్యే చెబుతున్నారని.. బీఆర్‌ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అభివృద్ధి అంటే శిలాఫలకాలు కాదు, ప్రజలకు ఉపయోగపడే పనులని, కానీ ఇక్కడ శిలాఫలకాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారని విమర్శిస్తున్నారు.

**కౌన్సిలర్ల గెలుపుతో మంత్రి పదవికి లైన్ క్లియర్..**

రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఎక్కువ సంఖ్యలో గెలిస్తేనే ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి రాజకీయంగా లైన్ క్లియర్ అవుతుందన్న ప్రచారం జోరుగా సాగుతోంది. మున్సిపాలిటీలో పార్టీ బలపడితే తన మంత్రి పదవికి మార్గం సుగమమవుతుందన్న లెక్కలతోనే ఆయన ఈ స్థాయిలో దూకుడు చూపుతున్నారన్న చర్చ రాజకీయ వర్గాల్లో హాట్‌గా మారింది.



పోచారం డివిజన్ ఇస్మాయిల్ ఖాన్‌గూడలో భూభారతి భూ సర్వేపై రైతులతో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడుతున్న తహసీల్దార్ చంద్రశేఖర్ తదితరులు.

## భూభారతి భూసర్వేకు రైతులు సహకరించండి

**తహసిల్దార్ చంద్రశేఖర్**

**ఘట్‌కేసర్ రూరల్,జనవరి22,ప్రభాతవార్త:** భూ సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్రప్రభుత్వం చేపట్టిన భూభారతి భూసర్వే కార్యక్రమానికి ప్రజలు సహకరించాలని తహసిల్దార్ చంద్రశేఖర్ అన్నారు. ఘట్‌కేసర్ సర్కిల్ పోచారం డివిజన్ ఇస్మాయిల్ ఖాన్‌గూడలో భూముల రిసర్వే చేసేందుకు పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామని భూభారతి సర్వేపై రైతులకు అవగాహన కల్పించేందుకు సమావేశం ఏర్పాటు చేసినట్లు తహసిల్దార్ తెలిపారు. గురువారం ఏర్పాటు చేసిన భూముల రీసర్వే అవగాహన సదస్సులో తహసిల్దార్ పాల్గొని మాట్లాడుతూ ఘట్‌కేసర్ మండలంలో ఇస్మాయిల్ ఖాన్‌గూడ, మాదారం గ్రామాలను భూభారతి పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. భూభారతి సర్వే కార్యక్రమంలో భాగంగా సర్వేఅధికారులు గ్రామంలో పర్యటించి మొదట గ్రామ సరిహద్దులను గుర్తింపు చేస్తారని తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కాలువలు వాటిని గుర్తించి మార్కింగ్ చేస్తారని అన్నారు. అనంతరం గ్రామంలోని వ్యవసాయ భూములు ఉన్న రైతులకు ఫారం9 కింద నోటీసులు జారీచేసి ఫలానా సమయంలో రైతులు తమ భూముల వద్ద ఉంటే వారి భూమిని సర్వేచేస్తారని సరిగ్గా ఉందా లేదాయని మార్కింగ్ చేస్తారని తెలిపారు. భూములసర్వే సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి వాటి పరిష్కరిస్తామని అన్నారు. భూముల సర్వే సందర్భంగా గ్రామస్తులు అధికారులకు సహకరించాలని కోరారు. భూ సర్వే ద్వారా భూముల సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసిల్దార్ రాజేందర్, మండల సర్వేయరు రూప, ఆర్ఐ సాయి, సింగిల్ విండో మాజీ చైర్మన్ గొంగళ్ల స్వామి కురుమ, డైరక్టర్ రామకృష్ణారెడ్డి, నాయకులు గొంగళ్ల బాలేశ్ కురుమ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గాయపడ్డ బాధితుడికి ఆర్థిక సహాయం

**తలకొండపల్లి, జనవరి22,ప్రభాత వార్త:** తలకొండపల్లి మండలం లింగరావుపల్లి గ్రామానికి చెందిన పులికంటి రాజు ప్రమాదవశాత్తు రేకుల ఇంటిపై నుంచి కింద పడి గాయపడ్డాడు. ఈవిషయం తెలుసుకున్న సింగిల్ విండో చైర్మన్ గట్ల కేశవ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి బాధితుడిని అవేర్ అస్పత్రి లో పరామర్శించి రూ. 10 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అదే విధంగా ఎ ఎం సి డైరెక్టర్ శ్యాంసుందర్ రెడ్డి రూ. 2 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.


బాధితుని పరామర్శిస్తున్న నాయకులు

## బ్రహ్మోత్సవాలకు కరెంటు మరమ్మతులు


రోడ్డుపై గల స్తంభాలను సరి చేయిస్తున్న సర్పంచ్ కటికల శేఖర్

**తలకొండపల్లి, జనవరి22,ప్రభాత వార్త:** తలకొండపల్లి గ్రామములో నిర్వహించే శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలకు అనుకూలంగా కరెంటు మరమ్మతులు నిర్వహించారు. గురు వారం గ్రామసర్పంచ్ కటికల శేఖర్ ఆధ్వర్యములో గ్రామము లోని రోడ్‌పై గల కరెంటు స్తంభా లను తీసివేశారు. గ్రామములోని చెన్నకేశవస్వామి ఉత్స వాలుఈనెల 23,24,25, తేదీలలో జరిగే బ్రహ్మోత్స వాలలో భాగంగా 25వ తేదీన తేరు (రథం) లాగే కార్యక్రమం ఉంటుంది రథం లాగే సమయంలో రోడ్డుకు అడ్డుగా ఉన్న కరెంటు స్తంభం తొలగించి మరో చోట కొత్త స్తంభం వేయించిన గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్ . ఆలయ కమిటీ సభ్యుల కోరిక మేరకు గ్రామ సర్పంచ్ దృష్టికి వచ్చిన వెంటనే స్పందించి స్తంభం తొలగించి పనులు ప్రారంభించినందుకు గాను గ్రామ సర్పంచ్ కటికెల శేఖర్ యాదవ్‌కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నాణ్యతా ప్రమాణాలు పాటించాలి


నర్సరీని పరిశీలిస్తున్న ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్

**జిల్లెడు చౌదరిగూడ,జనవరి 22,(ప్రభాతవార్త):** ఉపాధి హామీ నర్సరీ పనులలో ప్రభుత్వం సూచించిన నాణ్యత ప్రమాణాలను పాటించాలని ఎంపిడిఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లచ్చంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని ఆయన పరిశీలించారు. ప్రభుత్వ నిబంధన ప్రకారం నర్సరీని ఏర్పాటు చేయాలని అన్నారు. మట్టి ప్యాకెట్లు త్వరితగతిని నింపి మొక్కలు నాటాలని సూచించారు. ఈ కార్యక్రంలో టెక్నికల్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా

**జిల్లెడు చౌదరిగూడ,జనవరి 22,(ప్రభాతవార్త):** గ్రామంలోని పాఠశాల అభివృద్ధి



గ్రామ పంచాయితీ సభ్యులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

కోసం నిరంతరం కృషి చేస్తానని సర్పంచ్ సోని శేఖర్ అన్నారు. గురువారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు గ్రామ పంచాయితీ పాలకవర్గ సభ్యులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల అభ్యున్నతి కోసం కృషి చేయాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతుల్లో ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులను తమ పిల్లలగా భావించి విద్యా బోధన చేయాలని అన్నారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బాల్‌రాజు, ఇంచార్జి ప్రధానోపాధ్యాయురాలు శ్వేత, పాఠశాల చైర్మన్ విజయలక్ష్మి, సుప్రిత, శోభారాణి, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతరలో భక్తులకు తగిన సదుపాయాలు కల్పించాలి

**-ఆలయ స్థలం పరిరక్షణకు చర్యలు తీసుకోవాలి**

**-అధికారుల పనితీరుపై బిజెపి నేతల అసంతృప్తి**


మైసమ్మగుట్ట వద్ద ఏర్పాట్లపై ఇఒ భాగ్యలక్ష్మితో చర్చిస్తున్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

**ఘట్‌కేసర్, జనవరి 22, ప్రభాతవార్త:** ఈనెల 25న జరిగే ఘట్‌కేసర్ గట్టుమైసమ్మ జాతరలో భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు అధికారులు శ్రద్ధ వహించాలని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ బైపాస్ రహదారి పక్కన ఉన్న గట్టుమైసమ్మగుట్ట ఆలయాన్ని గురువారం ఆయన స్థానిక బిజెపి నాయకులతో కలిసి సందర్శించి మైసమ్మతల్లిని దర్శించుకున్నారు. ఆదివారం అమ్మవారి జాతర ఉన్న నేపథ్యంలో ఆయన ఏర్పాట్లను పరిశీలించారు. ఆలయ ఈఓ భాగ్యలక్ష్మితో ఆలయ నిర్వహణ, ఏర్పాట్లు, భక్తుల సదుపాయాలపై చర్చించారు. జాతరకు పెద్దసంఖ్యలో భక్తులు తరలిరానుండగా అధికారులు శాశ్వత మరుగుదొడ్ల నిర్మాణం చేయకపోవడంపై ఆయన విస్మయం వ్యక్తం చేశారు. గత పాలకులు ఆలయ అభివృద్ధి విషయంలో గొప్పలు చెప్పుకున్నారే గాని భక్తులకు సరైనా వసతులు కల్పించలేకపోయారని విమర్శించారు. అమ్మవారి ఆలయానికి చెందిన స్థలాన్ని పక్కన రియల్టర్లు ఆక్రమించి గోడలు నిర్మిస్తున్నా అధికారులు, పాలకమండళ్లు స్పందించకపోవడం శోచనీయమని, రహదారి నుంచి ఆలయానికి చేరుకోవడానికి ఇప్పటి వరకు సిమెంట్ రోడ్డు వేయకపోవడంతో జాతరలో దుమ్మురేగుతుందని భక్తులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటి వరకు ఆలయానికి ట్రస్ట్‌బోర్డు నియామకం చేయలేదని, దేవాదాయశాఖ నుంచి నిధులు కూడా కేటాయించడం లేదని ఆయన విమర్శించారు. మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్‌గౌడ్, కిసాన్‌మోర్చ అధ్యక్షులు కట్ట మధుసూధన్‌రెడ్డి, ప్రసాద్, కొత్త బాలుయాదవ్, గుండె నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

### మైసమ్మజాతరకు ఇఒ ఎమ్మెల్యే, నేతలకు ఆహ్వానం

**ఘట్‌కేసర్, జనవరి 22, ప్రభాతవార్త:** ఈనెల 25న జరిగే ఘట్‌కేసర్ ఘట్టుమైసమ్మ అమ్మవారి జాతరకు ఆలయ ఈఓ ఎల్.భాగ్యలక్ష్మి ప్రజాప్రతినిధులు, అధికారపార్టీ నేతలను ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి నివాసానికి వెళ్లిన ఈఓ భాగ్యలక్ష్మి ఆయనకు ఆహ్వాన పత్రికను అందజేసి జాతరకు రావాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుతలతో కలిసి ఆమె మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి, డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్, మాజీ ప్రజాప్రతినిధులను కలిసి జాతర ఆహ్వాన పత్రికను అందించారు.

# కాలనీల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలి


వెంకటేశ్వరకాలనీలో కరెంట్ సమస్యలను ఎఇకి తెలియజేస్తున్న మాజీ చైర్‌పర్సన్ పావని జంగయ్యయాదవ్

**ఘట్‌కేసర్, జనవరి 22, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పట్టణంలోని పలు కాలనీల్లో నెలకొన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ కోరారు. ఘట్‌కేసర్ డివిజన్ వెంకటేశ్వరకాలనీలో గురువారం ఆమె విద్యుత్ ఏఈ బి.యశ్వంత్‌కుమార్‌తో కలిసి కాలనీల్లో కరెంట్ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం ఇక్కడ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని ఏఇని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి ట్రాన్స్‌ఫర్మర్ బిగించి సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మాజీ కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, కాలనీవాసులు సంపత్‌కుమార్, బలరాం, రవి, కృష్ణ, హరి, ఆనంద్, రవిచారీ తదితరులు పాల్గొన్నారు.

# పోచారంలో తాగునీటి సరఫరాను పెంచండి

**నగర మేట్రో వాటర్ వర్క్స్ అధికారులకు మాజీ మున్సిపల్ చైర్మన్ వినతి**


పోచారం డివిజన్‌లో తాగునీటి సరఫరాను పెంచి నీటి బిల్లులను తగ్గించాలని కోరుతూ నగర మేట్రో వాటర్ వర్క్స్ మేనేజర్ సునీల్‌కు వినతి పత్రం అందజేస్తున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కొండల్ రెడ్డి.

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 22, ప్రభాత వార్త:** పోచారం డివిజన్ పరిధిలోని గ్రామాల్లో మంచినీటి బిల్లులను తగ్గించాలని కోరుతూ మున్సిపల్ మాజీ చైర్మన్ బి. కొండల్‌రెడ్డి నారపల్లిలోని హైదరబాద్ మేట్రో వాటర్‌వర్క్స్ జనరల్ మేనేజర్ సునీల్‌కు గురువారం వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని గ్రామాల్లో బోరునీళ్లు, కృష్ణాతాగునీరు కలిపి సరఫరా చేస్తున్నందున నీటి బిల్లులను తగ్గించాలని కోరారు. సరఫరా చేసే నీరు సైతం సరిపోవడం లేదని నీటి సరఫరాను పెంచాలని కోరారు. బడుగు బలహీన వర్గాలు నివసిస్తున్న ప్రజలకు నీటి బిల్లులు 20 నుండి 30 వేల వరకు చెల్లించాలని మేసేజ్‌లు వస్తున్నాయని నీటి బిల్లులను చూసి లబోదిబో మంటున్నారని అన్నారు. రాబోయే వేసవి దృష్ట్యా నీటి సరఫరాను పెంచడంతో పాటు నీటి బిల్లులను తగ్గించాలని కోరుతూ నగర వాటర్ వర్క్స్ మేనేజర్‌తో పాటు డైరక్టర్ అశోక్‌రెడ్డికి వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

**-- తాండూరు మున్సిపల్ నూతన కమిషనర్‌గా మధుసూధన్‌రెడ్డి -- కార్యాలయంలో బాధ్యతల స్వీకరణ**


మున్సిపల్ నూతన కమిషనర్‌గా బాధ్యతలు తీసుకున్న మధుసూధన్‌రెడ్డి

**తాండూరు, జనవరి 22, ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాండూరు మున్సిపల్ నూతన కమిషనర్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. గురువారం తాండూరు మున్సిపల్ కమిషనర్‌గా ఆయన బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రభుత్వం ఇక్కడ పనిచేస్తున్న కమిషనర్ యాదగిరిని కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీ చేశారు. దీంతో ఆయన స్థానంలో ఇంద్రేశం మున్సిపల్ కమిషనర్‌గా పనిచేస్తున్న మధుసూదన్‌రెడ్డిని నియమించారు. ఈ మేరకు తాండూరు మున్సిపల్ కమిషనర్‌గా మధుసూదన్‌రెడ్డి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. పాత కమిషనర్ యాదగిరి నుంచి బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. అందరి సహకారంతో వచ్చే మున్సిపల్ ఎన్నికలు మసర్దవంతంగా నిర్వహిస్తామని అన్నారు. మరోవైపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది కొత్త కమిషనర్‌కు స్వాగతం పలికి.. పాత కమిషనర్‌ను సన్మానించి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ మణిపాల్, మేనేజర్ నరేందర్‌రెడ్డి, ఏఈ ఖాజా హుస్సేన్, పలు విభాగాల అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## గ్రామ ప్రజల సహకారంతో ఆలయాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తా

**శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ చైర్మెన్‌గా కుమ్మరి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం**



**కేశంపేట, జనవరి 22, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని పోమాల్‌పల్లి-కొండారెడ్డిపల్లి గుట్టపై భక్తుల ఆరాధ్యదైవంగా వెలసిన శ్రీ లక్ష్మీ ్మ వెంకటేశ్వర స్వామి దేవస్థానానికి నూతనంగా నియమితులైన ఆలయ చైర్మెన్ కుమ్మరి సత్యనారాయణతో పాటు ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం భక్తిశ్రద్ధలు, వేద మంత్రోచ్చారణల నడుమ అత్యంత ఘనంగా భక్తిశ్రద్ధలతో నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమం గ్రామ పెద్దలు, భక్తులతో కిటకిటలాడింది.ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజలు, స్వామివారి ఆశీర్వచనాలు నిర్వహించారు. అనంతరం నూతన చైర్మెన్ మరియు కమిటీ సభ్యులతో అధికారికంగా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిపోయింది.నూతన చైర్మెన్‌కు సర్పంచ్ ఆనంద్, ఉపసర్పంచ్ కర్నెకోట నరేష్, మాజీ సర్పంచ్ స్వాతి బాలేశ్వర్, యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్, గ్రామ పెద్దలు కలిసి నూతన చైర్మెన్ కుమ్మరి సత్యనారాయణను శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

**ఈ సందర్భంగా కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పల్లె ఆనంద్ మాట్లాడుతూ,**

శ్రీ లక్ష్మీ ్మ వెంకటేశ్వర స్వామి ఆలయం పోమాల్‌పల్లి-కొండారెడ్డిపల్లి గ్రామాలకు ఆధ్యాత్మిక హృదయంగా నిలుస్తోంది. ఆలయ అభివృద్ధి గ్రామ అభివృద్ధితో సమానం. నూతన చైర్మెన్ కుమ్మరి సత్యనారాయణ సమర్థ నాయకత్వంలో ఆలయం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశిస్తున్నాం. గ్రామపంచాయతీ తరఫున అన్ని విధాలా సహకారం అందిస్తాం అని తెలిపారు.

**ఉపసర్పంచ్ కర్నెకోట నరేష్ వ్యాఖ్యలు**

**ఉపసర్పంచ్ కర్నెకోట నరేష్ మాట్లాడుతూ,**

ఆలయ నిర్వహణలో పారదర్శకత, భక్తులకు సౌకర్యాలు ముఖ్యమైనవి. ప్రతి పండుగను ఘనంగా నిర్వహిస్తూ, గ్రామ ప్రజల భాగస్వామ్యంతో ఆలయాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలి. నూతన కమిటీ ఈ బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తుందని నమ్ముతున్నాం అని అన్నారు.

**మాజీ సర్పంచ్ స్వాతి బాలేశ్వర్ మాట్లాడుతూ..**

ఈ ఆలయం కేవలం పూజా స్థలం మాత్రమే కాదు, గ్రామ ఐక్యతకు ప్రతీక. గతంలో చేసిన అభివృద్ధి పనులను కొనసాగిస్తూ, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచేలా ఆలయాన్ని అభివృద్ధి చేయాలి. నూతన చైర్మెన్‌కు నా పూర్తి మద్దతు ఉంటుంది అని తెలిపారు.యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ అభిప్రాయం

**యువ నాయకులు కానం ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ,**

గ్రామ యువతను ఆలయ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలి. సేవా కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆలయాన్ని గ్రామాభివృద్ధికి కేంద్రంగా మార్చాలి. నూతన చైర్మెన్ యువతకు ప్రోత్సాహం అందిస్తారని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు.

**గ్రామ పెద్దలు మాట్లాడుతూ,**

సంప్రదాయాలు, ఆచారాలను కాపాడుతూ, భక్తుల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడమే ఆలయ కమిటీ ప్రధాన బాధ్యత. దేవస్థానం నిర్వహణలో ఎలాంటి భేదాభిప్రాయాలకు చోటు లేకుండా అందరినీ కలుపుకొని ముందుకు సాగాలి అని సూచించారు.

**నూతన చైర్మెన్ కుమ్మరి సత్యనారాయణ స్పందన**

నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన ఆలయ చైర్మెన్ కుమ్మరి సత్యనారాయణ మాట్లాడుతూ,నా మీద ఉంచిన ఈ బాధ్యతను స్వామివారి ఆశీర్వాదంతో, కమిటీ సభ్యుల సహకారంతో నిబద్ధతగా నిర్వర్తిస్తాను. ఆలయ అభివృద్ధి, భక్తులకు మౌలిక సౌకర్యాలు, నిత్య పూజలు, పండుగల నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పనిచేస్తాను. గ్రామ ప్రజల సహకారంతో ఈ ఆలయాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.


తాహసిల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న సర్పంచ్ గోవు అంజమ్మ తదితరులు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి

**తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ**

**నందిగామ, జనవరి 22, ప్రభాత వార్త:** నందిగామ మండలం రంగాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 131 లో 1 ఎక్కర.26 గుంటల ప్రభుత్వ భూమిని పక్కనే ఉన్న డిఎల్ఎఫ్ వెంచర్ యజమానులు ఆక్రమించారని, ఈ భూమిని సర్వే చేయించి గ్రామపంచాయతీ అవసరాల కోసం ఉపయోగపడేలా చూడాలని బుధవారం రంగాపూర్ సర్పంచ్ గోవు అంజమ్మ, ఉప సర్పంచ్ బసవరాజు నందిగామ తాహసిల్దార్ సైదులుకు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ భూమిలో ఓవర్ హెడ్ ట్యాంక్, సంపత్ నిర్మించారని అధికారికిచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. సల్వేంద్రిగూడ గ్రామానికి స్మశానవాటిక లేదని, ప్రజలు చాలాఇబ్బందులకు గురవుతున్నారని, ఈ భూమిలో కొంత భాగాన్ని దహనసంస్కారాలకు వాడుకుంటామని విన్నవించారు. తహసిల్దార్‌ను కలిసిన వారిలో వార్డు సభ్యులు జింకల రామచందర్, తోట అవినాష్, ముచ్చర్ల శ్రీరాములు, చందు, సత్యం, నాయకులు గోవు రవికుమార్, నరసింహులు తదితరులు ఉన్నారు.



హైస్కూల్ విద్యార్థులకు రెడీమేడ్ స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేస్తున్న సర్పంచ్ కృష్ణ

# సర్పంచ్ ఔదార్యం..!

**విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసిన కొమ్ము కృష్ణ**

**నందిగామ, జనవరి 22, ప్రభాత వార్త:** నందిగామ మండల కేంద్రానికి చెందిన హైస్కూల్ విద్యార్థులకు నందిగామ సర్పంచ్ కొమ్ము కృష్ణ రూ.1.50 లక్షలతో రెడ్ మేడ్ స్పోర్ట్ యూనిఫామ్ అందజేశారు. విద్యార్థుల చదువులను ప్రోత్సహిస్తూ వారికి స్పోర్ట్స్ యూనిఫామ్ పంపిణీ చేయడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు సర్పంచ్ కొమ్ము కృష్ణ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సుధాకర్, ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఎర్ర వెంకటేష్ గౌడ్, మాజీ ఎంపిటిసి కుమార్ గౌడ్, నాయకులు అబ్దుల్ గని, ఎర్రగారి రమేష్, నరేందర్ రెడ్డి, దార శ్రీనివాస్ , ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అరైవ్..అలైవ్ నినాదంతోనూ రోడ్డు భద్రతపై ప్రదర్శన



ప్రజలకు అవగాహన కల్పించిన జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి,పాల్గొన్న పోలీస్,ట్రాఫిక్ ఎస్ఐలు, ఆర్టీఏ అధికారులు, వాహనదారుల దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 22, ప్రభాతవార్త:** శామీర్‌పేట రాజీవ్‌రహదారిన నల్సార్ చౌరస్తా బస్టాప్ వద్ద రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకుని జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డితో పాటు ఆర్టీఏ, పోలీసు, ట్రాఫిక్ పోలీసు సంబంధిత అధికారులు పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణపై వాహనదారులకు అవగాహన కల్పించారు. గురువారం శామీర్‌పేటలో నల్సార్ చౌరస్తా వద్ద రోడ్డు భద్రతపై వాహనదారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారు అవగాహన కల్పించారు. పోలీసులు అరైవ్..అలైవ్ నినాదంతోనూ రోడ్డు భద్రతపై ప్రదర్శన నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలు అధికంగ జరుగుతున్న స్థలాలు రోడ్లను బ్లాక్ స్పాట్స్‌గా ఉన్న వాటిని గుర్తించి వాహనదారులకు రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కల్పించారు. గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను ప్రదర్శన ద్వారా రోడ్డు భద్రత నియమాలను వారు వివరించారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్స్ ధరించాలని, కార్లు నడుపుతున్న వారు బెల్టులు పెట్టుకోవాలని, రాగ్‌రూట్‌లో వెళ్లవద్దని, సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని, ప్రమాదాల నివారణకు రోడ్డు భద్రత నిబంధనలు, నియామాలు పాటించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్ బి.జైపాల్‌రెడ్డి, శామీర్‌పేట ఎస్ఐలు శశివర్ధన్‌రెడ్డి, కృష్ణ, సిబ్బంది, అల్వాల్ ట్రాఫిక్ ఎస్ఐ నవీన్‌రెడ్డి, ఆర్టీఏ నుంచి ఎంవిఐ కిరణ్‌కుమార్, ఆర్అండ్‌బి ఏఈ రంజిత్, జిహెచ్ఎంసి ఏఈ తిరుపతి, తదితరులు సందర్శించి కార్యక్రమంలో పాల్గొన్నారు.


రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**భద్రతా నియమాలను పాటిస్తే**

# ప్రాణాలు కాపాడుకోవచ్చు

**ఎస్ఐ రమేష్ కుమార్**

**చౌడపూర్, జనవరి 22, ప్రభాతవార్త :** వాహన దారులు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే తమ ప్రాణాలను కాపాడుకోవచ్చని కుల్కచర్ల ఎస్ఐ రమేష్ కుమార్ తెలిపారు.. జనవరి 1 నుంచి జనవరి 31 వరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రతా మాసిక కార్యక్రమాలలో భాగంగా.. రోడ్డు ప్రమాదాల నివారణ, చలానాలు విధించడం, రక్షణ,భద్రత పట్ల ప్రజల్లో అవగాహన పెంచడానికి కుల్కచర్ల పోలీస్ స్టేషన్ పరిధిలో పలు కార్యక్రమాలను నిర్వహించామని ఎస్ ఐ అన్నారు... గురువారం వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా ఆదేశాల మేరకు, కుల్కచర్ల పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి. రమేష్ కుమార్ ఆధ్వర్యంలో చౌడపూర్ మండల కేంద్రంలో అవగాహన కల్పించారు. సంతలు, షాపులు, కిరాణా దుకాణాలలో ప్రజలు, వినియోగదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ఎక్కువ ప్రమాదాలు అవుతున్నాయని,హెల్మెట్ ను తప్పని సరిగా ధరించాలని , సీట్ బెల్టులను వాడాలని ప్రజలకు సూచనలు అందించారు.పలు పార్టీలకు చెందిన ఎల్పటి అశోక్, రాందాస్ నాయక్, సలీం, యాదయ్య తదితర నాయకులు , యువకులు , పీసీలు రమేష్, అంజనేయులు, ప్రవీణ్ రెడ్డి, మధుకర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్లు పాల్గొన్నారు.

## యాచారంలో 37 కుక్కలకు పోస్టుమార్టం



యాచారం, జనవరి 22, ప్రభాత వార్త: యాచారం గ్రామపంచాయతీలో కుక్కలను చంపిన సంఘటనలో పోలీసుల ఆదేశాల అనుసారం యాచారం పశు వైద్యాధికారి రేఖ ఆధ్వర్యంలో 37 కుక్కలను గుర్తించి బుధవారం పోస్టార్టం చేశారు. యాచారంలోని డంపింగ్ యార్డ్ వద్ద జెసిబితో పూడ్చిపెట్టిన కుక్కల కళేబారాలను గుర్తించి పోస్టుమార్టం చేసినట్లు పేర్కొన్నారు. సిఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై మధు పోలీసు బృందంతో కలిసి డాక్టర్ ఆనంద్ రెడ్డి, డాక్టర్ కిరణ్ కుమార్, డాక్టర్ సుధా రెడ్డి, డాక్టర్ శేఖర్ సిబ్బంది తో కలిసి పోస్టుమార్టం పాల్గొన్నారు.

## గాయత్రీ దేవాలయంలో ఘనంగా వార్షికోత్సవ పూజలు

ఘట్‌కేసర్ రూరల్, జనవరి 22, ప్రభాత వార్త: పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ గాయత్రీ ఆలయంలో అమ్మవారి 21వ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం గాయత్రీ దేవి నిత్యపూజ, మహాచండీ హవనం, సామూహిక కుంకుమార్చన, లక్ష పుష్పార్చన వంటి పూజలు జరిగాయి. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి, ఆలయ ట్రస్టు బోర్డు సభ్యులు నాబోతు సిద్ధిరాములు గుప్తా, చెన్నమనేని వెంకటరావు, జోగినపెల్లి మోహన్ రావు, పానుగంటి నరసింహారావు, గాలి బిక్షపతి, వేదపండితులు భక్తులు పాల్గొన్నారు.



వార్షికోత్సవ పూజల్లో భాగంగా శ్రీ గాయత్రీదేవి అమ్మవారిని అలంకరణ చేసిన దృశ్యం.

## ప్రభుత్వ గురుకులాలలో మెరుగైన విద్య




డ్వాక్రా భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్

యాచారం, జనవరి 22, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ గురుకుల పాఠశాలల బలోపేతానికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తుందని పేద విద్యార్థులందరూ వసతి గృహాల్లో చదువుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని తాడిపర్తి సర్పంచ్ నీలం ఝాన్సీ పేర్కొన్నారు. గురువారం యాచారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామం లో టి జి సి ఈ టి అడ్మిషన్ల అవగాహన కార్యక్రమం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థ జాయింట్ సెక్రెటరీ బి సక్రు నాయక్, రాష్ట్ర అధికారి కె నిర్మల, నల్ల కంచె ప్రిన్సిపల్ లీలావతి, కందుకూరు ప్రిన్సిపల్ బి రామయ్య, శంషాబాద్ ప్రిన్సిపల్ పి నాగేశ్వరరావు, ఇబ్రహీంపట్నం వైస్ ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ ఫ్యాకల్టీ కుంట్ల యాదయ్య కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విద్యార్థుల తల్లి దండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జనరల్ గురుకులాలు 123 ఉన్నాయని వీటిలో ప్రతి సంవత్సరం 55 వేల వరకు 5వ తరగతిలో అడ్మిషన్లు జరుగుతున్నాయని అన్నారు. మైనార్టీ గురుకులం తప్ప మిగతా వాటిని 25 జనవరి 2026 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తారని అర్హులైన విద్యార్థులు అందరూ దరఖాస్తు చేసుకోవాలన్నారు. గురుకులంలో ఆరు ఏడు ఎనిమిది తొమ్మిది తరగతులకు కూడా ఖాళీలు ఉన్నాయని వాటికి కూడా దరఖాస్తు చేసుకోవాలన్నారు. టి జి ఎస్ ఆర్ డబ్ల్యు ఈ ఐ ఎస్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్ ఉపసర్పంచ్ జనీగే శ్రీశైలం ఆధ్వర్యంలో గురుకుల దరఖాస్తుల విషయంలపై అవగాహన కల్పించారు. రెండు గ్రామాలలో ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి చైతన్యపరిచారు.

### రథసప్తమి..రంగనాయకస్వామికి గరుడసేవ

ఘట్‌కేసర్, జనవరి 22, ప్రభాతవార్త: ఈనెల 25న రథసప్తమి సందర్భంగా రంగనాయక స్వామికి గరుడసేవ నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త టిపి.పవనాచార్యులు తెలిపారు. ఘట్‌కేసర్ సర్కిల్ ఎదులాబాద్‌లోని శ్రీగోదా సమేత మన్నారురంగనాయకస్వామి దేవ స్థానంలో రథసప్తమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని ఆయన చెప్పారు. ఆలయంలో ఉదయం 10 గంటలకు ఉత్సవమూర్తులను గరుడ వాహ నంపై ఊరేగింపు నిర్వహిస్తారని, స్వామి గరుడ సేవలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ధర్మకర్త పవనాచార్యులు కోరారు.

## -విద్యార్థి దశలోనే భక్తి భావం పెంపొందించాలి




శ్లోకాలు పఠిస్తున్న చిన్నారులు

### విద్యావేత్త పర్యాద రామకృష్ణ

తాండూరు, జనవరి 22, ప్రభాతవార్త : అయేధ్య రామ మందిరం నిర్మించి మూడేళ్ల పూర్త యిన సందర్భంగా తాండూరు పట్టణంలోని శ్రీ సంస్కార్ విద్యాపీఠ్ ప్రైవేట్ పాఠశాలలో గురువారం ఘనంగా రామ మందిర నిర్మాణం ఆవశ్యకతపై ప్రత్యేక కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథితిగా విద్యావేత్త, మోటివేషన్ వక్త పర్యాద రామకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే భక్తి భావం, క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించడంతో తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయుల పాత్ర క్రియాశీలకం అన్నారు. సుమారు 500ఏళ్ల తరువాత రామ మందిరం నిర్మించు కోవడం యావత్ ప్రపంచమే గర్వించదగ్గ విషయమన్నారు. శ్రీరాముని జీవిత చరిత్ర, ఆయన బోధించిన ధర్మం, కర్తవ్యం, రామాయణంపై విద్యార్థులకు అవగాహన కల్పించడం సంతోషకరమని అన్నారు. మరోవైపు విద్యార్థులు శ్రీరాముని వేషధారణ, భక్తి గీతాలు, నాటికలు విద్యార్థులే స్వయంగా శ్లోకాల పఠనంతో పాఠశాలలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ విజయనిర్మల, వైస్ ప్రిన్సిపల్ కె. సరిత, డైరెక్టర్స్ స్వాతి, పవన్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవు

### ..పెద్దేముల్ ఎస్ఐ శంకర్

పెద్దేముల్, జనవరి 22, ప్రభాతవార్త: అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని పెద్దేముల్ ఎస్ఐ శంకర్ హెచ్చరించారు. బుధవారంరాత్రి బొం కూరు వాగునుంచి పెద్దేముల్ మం డలం జన గాం గ్రామా నికి అక్ర మంగా ఇసుక రవాణ చేస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకొని సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ శంకర్ మాట్లాడుతూ ఇసుక రవాణకు అనుమతులు తప్పనిసరి ఉండాలని అన్నారు. ఎవరైన అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.



సీజ్ చేసిన ఇసుక ట్రాక్టర్



ఫోటో రైట్ అప్ 03: చేగూరులో క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు.

## చేగూర్‌లో అట్టహాసంగా క్లస్టర్ ఆటల పోటీలు

నందిగామ, జనవరి 22, ప్రభాత వార్త: నందిగామ మండలంచేగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం జరిగిన క్లస్టర్ లెవెల్‌లో ఏడు గ్రామ పంచాయతీల క్రీడాకారులు బండోని గూడ, బుగ్గోని గూడ, చేగూరు, కన్హ, నర్సప్పగూడ, తాళ్లగూడ, వెంకమ్మగూడ సుమారు 250 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కబడ్డీ, కోకో, వాలీబాల్, చెస్, క్యారమ్స్ తదితర క్రీడలు నిర్వహించారు. క్లస్టర్ ఇంచార్జ్ బి గోపాల్ సింగ్, ఫిజికల్ డైరెక్టర్ మండల్ లెవల్‌కు ఫార్వర్డ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చేగూరు గ్రామ యువ సర్పంచ్ మంకాల శ్రీశైలం, ఫిజికల్ డైరెక్టర్ సిద్ధార్థ ,ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ఉపాధ్యాయులు మురళీకృష్ణ, పంచాయతీ సెక్రటరీ శ్రీమతి వీణ ,ఉప సర్పంచ్ ఆవుల మంద శివశంకర్, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు, శాంతినికేతన్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే ప్రధాన ధ్యేయం

### ..సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్

పెద్దేముల్, జనవరి 22, ప్రభాతవార్త: గ్రామ అభివృద్ధే తమ ప్రధాన ధ్యేయమని సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండలం తింసాన్‌పల్లి గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో నూతన ద్వాక్ర భవన నిర్మాణ పనులకు సర్పంచ్ శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రకళ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్య పనులు, వీధిలైట్లు, మంచినీటి సౌకర్యం, తదితర మౌలిక వసతుల కల్పనకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషిచేస్తానని అన్నారు. ద్వాక్రా భవన నిర్మాణం చేపట్టడం ద్వారా మహిళలకు ఎంతో సౌలభ్యంగా ఉంటుందని అన్నారు. ప్రజాప్రతినిధుల, అధికారుల, గ్రామపెద్దల, యువకుల సహకారంతో మండ లంలోనే తింసాన్‌పల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని స్పష్టంచేశారు. ఈ కార్యక్రమంలో ఎఇ వినోద్, పంచాయతీ కార్యదర్శి రషీద్‌పాష,  కాంగ్రెస్‌పార్టీ గ్రామకమిటి అధ్యక్షులు యండి.అనిఫ్, ఉపాధ్యాక్షులుపల్లె రవి, వార్డు మెంబర్ జోగు క్రిష్ణ, స్కూల్ చైర్మెన్ మంజుల, విఏఓ క్రిష్ణయ్య, గ్రామపెద్దలు గొల్ల వెంకటయ్య, శాంతప్ప, పల్లెరాములు, శ్రీనివాస్, ఈశ్వర్,విజయ్, కారోబార్ క్రిష్ణ పాల్గొన్నారు.



ద్వాక్ర భవన నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన సర్పంచ్

## గ్రామీణ క్రీడాకారులకు సిఎం కప్‌తో కొత్త ఉత్సాహం

### ..నిర్ధ వెల్లి గ్రామ సర్పంచ్ చేదురువల్లి భాస్కర్ గౌడ్

కేశంపేట, జనవరి 22, ప్రభాతవార్త: కేశంపేట మండల పరిధిలోని నిర్ధవెల్లి గ్రామం లోగ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించి, యువతను క్రీడల వైపు ఆకర్షించాలనే లక్ష ్యంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తోందని మట్టిలో మాణిక్యాలు మా గ్రామీణ క్రీడాకారులని నిర్ధవెల్లి గ్రామ సర్పంచ్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ అన్నారు.గురువారం నిర్ధవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలను సర్పంచ్ భాస్కర్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో క్రీడలపై అవగాహన పెరిగితే యువత శారీరకంగా, మానసికంగా బలపడుతుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎదగాలన్నదే సీఎం కప్ ప్రధాన ఉద్దేశ్యం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో



పాఠశాల ఉపాధ్యాయులు కర్ణాకర్ గౌడ్, శారీరక శిక్షణ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, రవికుమార్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, గ్రామ వార్డు సభ్యులు సిలువేరు చంద్రయ్య, రమేష్, చందు, మంజుల జగదీష్, దిద్దెల జంగయ్య, మూవీస్ ఖాన్, ముత్యాలు, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

### సర్పంచ్ రవిచందర్ నాయక్

కుల్కచర్ల,జనవరి 21 ప్రభాతవార్త: సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని సర్పంచ్ రవిచందర్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని చెరువు ముందలి తాండ గ్రామ పంచాయతీకి చెందిన ఆనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందడంతోరూ. 2800 వేల చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తుందని అన్నారు.ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ప్రభుత్వం విద్యా, వైద్యంకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, తోప్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ విద్య బోధన అంగన్‌వాడీ టీచర్స్‌కి అప్పగించాలి

..అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ నూతన కమిటీ ఎన్నిక

..సిఐటియు జిల్లా అధ్యక్షులు బుస్స చంద్రయ్య

కొడంగల్,జనవరి 22ప్రభాతవార్త: ప్రీప్రైమరీ విద్య బోధన అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్‌కు అప్పగించాలని,అదనపు వేతనాలు చెల్లించాస్తు అంగన్‌వాడీ టీచర్లకు బిఎల్ఓ డ్యూటీలు అదనపు పనిభారాన్ని తగ్గించాలని,ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు స్కీమ్ వర్కర్స్ లేబర్ కోడ్‌లకు వ్యతిరేకంగా స్మైను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి నర్సమ్మ,ఉపాధ్యక్షురాలు బాలమణి పిలుపు నిచ్చారు.సిఐటీయూ తెలంగాణా అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ అద్వర్యంలో అంగన్‌వాడీ టీచర్స్ నూతన కొడంగల్ ప్రాజెక్టుకమిటీని గురువారం ఎన్నుకున్నారు. ప్రీప్రైమరీ సెంటర్‌లను వికారాబాద్ జిల్లాలో వెంటనే రద్దు చేయాలని లేకుంటే విద్య బోధన అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్‌కు అప్పగించాలని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపీ ప్రభుత్వం నూతన జాతీయ విద్య విధానంలో భాగంగా ప్రీప్రైమరీ పీఎం శ్రీవిద్య అంగన్‌వాడీ సెటర్లను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర చేస్తుందని అన్నారు.అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్‌కు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పిస్తు రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పిస్తు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలను కాపాడుకోవాలని సిఐటీయూ అంగన్వఆడీ టీచర్స్,హెల్పర్స్ యూనియన్ అద్వర్యంలో కార్మికులకు,కర్షకులకు వ్యతిరేకంగా తీసకొస్తున్న చట్టాలపై ఫిబ్రరి 12న దేశవ్యాప్తంగా లేబర్ కోడ్‌లకు జాతీయ నూతన విద్య విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.అనంతరం కొడంగల్ ఐసిడీఎస్ ప్రాజెక్టు నూతన గౌరవ అధ్యక్షులుగా అన్నారం అరుణ అధ్యక్షురాలుగా నవనీత,కార్యదర్శిగా సంతోష,ఉపాధ్యక్షురాలుగా చంద్రకళ,సహాయ కకార్యదర్శిగా కే.అరుణ, బాలమణి, సుకన్య, రాముల మ్మలతో పాటు కమిటీ సభ్యులుగా వెంకటమ్మ,నరసింగమ్మ,యాదమ్మ,అంజమ్మలను ఎన్నుకున్నారు.



నూతనంగా ఎన్నికైన అంగన్‌వాడీ టీచర్స్,హెల్పర్స్ కమిటీ

## క్రీడలు సృజనాత్మకతను వెలికి తీస్తాయి



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ట్రస్మా కోర్ కమిటీ మెంబర్ నాగయ్య

వికారాబాద్, జనవరి 22, ప్రభాతవార్త : విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత ు వెలికి సేందుకు క్రీడలు ఎంతో దోహదపడుతాయని వికారాబాద్ మండల విద్యాధికారి బాబు సింగ్ అన్నారు. ట్రస్మా వికారాబాద్ శాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు రెండు రోజులపాటు ఇండోర్ గేమ్స్‌ను శ్రీ వివేక వాణి విద్యాలయం లో నిర్వహించడం జరిగింది. ఈ క్రీడా పోటీలో వికారాబాద్ నియోజకవర్గం నుండి 26 ప్రైవేటు పాఠశాలలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బాబు సింగ్ విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతోపాటు, శారీరిక, మానసిక దృఢత్వం కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ఆయన కోరారు. విద్యార్థులు సెల్ఫోన్ల ు వాడకూడదని , సెల్ ఫోన్ వలన జ్ఞాపక శక్తి తగ్గుతుందని అదేవిధంగా కండ్లకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. తల్లిదండ్రులు మీ పిల్లల ు వందకు వంద మార్కులు రావాలని కోరుకోవడం కంటే అన్నిట్లో నూ 80-90 శాతం మార్కులు వచ్చిన 100 వచ్చినట్లేనని ఆయన తెలిపారు. అనంతరం ట్రస్మ రాష్ట్ర కోర్ కమిటీ మెంబర్ ఎం. నాగయ్య మాట్లాడుతూ విద్యార్థులు కేవలం మార్కుల కోసం కాకుండా సమాజం మీద అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందన్నారు. నేడు ఏఐ లాంటి సాంకేతిక పరిజ్ఞానాలు రావడంతో అందుకు తగ్గట్లుగా విద్యార్థులు పాఠశాల దశ నుంచే సాంకేతిక పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడలపై ఆసక్తి చూపాలని, ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు కూడా కేవలం మార్కులపై దృష్టి పెట్టకుండా క్రీడల పట్ల కూడా విద్యార్థుల ు ప్రోత్సహించాలన్నారు. ట్రస్మా ఆధ్వర్యంలో విద్యార్థులకు ఇండోర్ క్రీడలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహా కార్యదర్శి బసవరాజ్, జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, జిల్లా కోశాధికారి వీ.ప్రకాష్ చారి, పట్టణ అధ్యక్షుడు సి. చంద్రశేఖర్, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, కోశాధికారి సుధీర్ వివిధ పాఠశాలల కరస్పాండెంట్లు టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆయూష్ ప్రకృతి వైద్యంతో ప్రజలకు ఉపయోగం



వైద్య పరీక్ష చేయించుకుంటున్న మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డి

ఘట్‌కేసర్, జనవరి 22, ప్రభాతవార్త: నేటి జీవనశైలీతో పెరుగుతున్న అనారోగ్య సమస్యలకు ప్రకృతి వైద్య చికిత్సతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని మాజీ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్‌లో ఆయూష్ విభాగం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ప్రకృతి వైద్య శిభిరం నిర్వహించారు. తెలంగాణ యోగాధ్యయన పరిషత్ (టిజివైపి) కొణిజేటి రోశయ్య ప్రభుత్వ ప్రకృతి చికిత్సాలయం సౌజన్యంతో ఏర్పాటు చేసిన శిభిరంలో దాదాపు 200 మందికి పరీక్షలు చేసి అవసరమైన చికిత్స, మందులు, పోషక లడ్డూలు, ఆరోగ్య సలహాల పుస్తకాలు అందజేశారు. బ్రూక్‌బాండ్‌కాలనీలోని డ్వాక్రా భవనంలో జరిగిన శిభిరాన్ని పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు సందర్శించి పరీక్షలు చేయించుకోగా ఆరోగ్య కోసం వైద్యులు సూచనలు చేశారు. బుధవారం మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్, సహకార సంఘం మాజీ చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు మామిండ్ల ముత్యాలుయాదవ్, మాజీ కౌన్సిలర్లు కొమ్మిడి అనురాధ, కడుపొల్ల మల్లేశ, ఆర్‌బిఎస్ మాజీ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, మాజీ వార్డుసభ్యులు గడీల సంజీవరెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, స్థానిక నాయకులు ఎండి.సిరాజుద్దీన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డిలు శిభిరాన్ని సందర్శించారు. గురువారం మాజీ ఎంపిపి సుదర్శన్‌రెడ్డితో పాటు మున్సిపల్ బిజెపి అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి విక్రాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్‌గౌడ్, గుండె నరేశ్, బాలుయాదవ్‌లు శిభిరాన్ని సందర్శించారు. శిభిరం సమన్వయకర్త డాక్టర్ నవీన్‌జ్యోతి, వైద్యులు జె.ప్రేమలత, జంగయ్య, సీనియర్ మెడికల్ అధికారి డాక్టర్ గోపి, మెడికల్ అధికారులు కేతన్, శ్రీవల్లి, జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్లు, జూనియర్ డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



ఆన్‌లైన్ ధరఖాస్తు కరపత్రాన్ని విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్

### మైనార్టీ రెసిడెన్షియల్ కళాశాలలో ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు

కొడంగల్,జనవరి 22,ప్రభాతవార్త: తెలంగాణా మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కొడంగల్ బాలురకళాశాలలో ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకునేందుకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ రాఘవేందర్ ఓ ప్రకటనలో తెలిపారు.కళాశాలలో సిఇసి,హెచ్‌ఈసి,ఇంగ్లీష్ మీడియం గ్రూపులకు సంభందించి కోర్సుల్లో చేరేందుకు ఆసక్తి గల మైనార్టీల,నాన్ మైనార్టీ విద్యార్దులు ధరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందుకు గాను ఫిబ్రవరి 28వ తేది వరకు ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఇమామ్ ముక్తి మహమ్మద్ సాలెక్,అద్వకేట్ మహమ్మద్ జిలాని ,యాసిం,ఎన్జీఓ కార్యకర్తలు,లీడర్స్,అద్వకేట్స్ ,పేరెంట్స్,అద్యాపకులు,మహమ్మద్ రావుఫ్ ,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

### మైనార్టీ రెసిడెన్షియల్ లో 5వ తరగతిలో ప్రవేశాలు ప్రారంభం...




ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉపాధ్యాయులు

దుద్యాల్, జనవరి 22, ప్రభాతవార్త : మండల పరిధిలోని చిల్ముల్ మైలారంలో గల తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశాలు ప్రారంభించినట్లు ప్రిన్సిపల్ రాఘవేందర్ తెలిపారు. టిపిసిసి మెంబర్ మహ్మద్ యూసూఫ్, చిల్ముల్ మైల్వార్ సర్పంచ్ బాలప్పలచే ప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని 4వ తరగతి చదివే ఆసక్తి గల మైనారిటీ విద్యార్థులు 5వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 28 వరకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.